ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇండోనేషియా పర్యటన ముగించుకుని ఆస్ట్రేలియాలో పర్యటన కోసం బయలుదేరారు.
2. దేశంలో అనేక ప్రాంతాల్లో గత వారం రోజులుగా వర్షాలు కూరవడంతో వర్షపాతం కొరత అంచనా వేసిన జిల్లాల సంఖ్య తగ్గిందని వ్యవసాయ శాఖమంత్రి శివ్ రాజ్ సింగ్ చౌహాన్ ఎల్ నినో మీద జరిపిన సమీక్ష సమావేశంలో చెప్పారు.
3. ఉద్యోగ భవిష్య నిధి ఖాతాదారుల వడ్డీ చెల్లింపులు ఈ నెల 15వ తేదీనాటికి పూర్తవుతాయని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవ్య చెప్పారు.
4. FIFA ప్రపంచ కప్పు ఫుట్ బాల్ టోర్నమెంట్ క్వార్టర్ ఫినల్స్ లో ఆడే చివరి ఎనిమిది జట్లు ఖరారయ్యాయి.

**PM MODI INDIA AUSTRALIA TIES:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆస్ట్రేలియా పర్యటన ఈరోజు ప్రారంభమవుతోంది. ఇరు దేశాల మధ్య వారధిగా ఉన్న శక్తివంతమైన ప్రవాస భారతీయులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఆర్థిక వ్యూహాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం. మూడు రోజుల పాటు ఇండోనేషియాలో విజయవంతంగా పర్యటించిన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం ఆస్ట్రేలియా మార్గంలో ఉన్నారు. తన మూడు రోజుల ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా... మెల్‌బోర్న్‌లో ఆ దేశ ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి మూడవ 'భారత్-ఆస్ట్రేలియా వార్షిక శిఖరాగ్ర సదస్సు'లో మోదీ పాల్గొననున్నారు. ఇరు దేశాల నేతల మధ్య

జరిగే చర్చల్లో కీలక ఖనిజాలు, సైబర్ సెక్యూరిటీ రంగం, సప్లై చైన్, నిలకడ, కొత్తగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, తదితర రంగాలలో సహకారంపై ప్రధానంగా చర్చించనున్నారు. అలాగే, భారత్-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరమ్‌లో కూడా ప్రధానమంత్రి మోదీ పాల్గొని, ఇరు దేశాల అగ్రశ్రేణి వ్యాపార ప్రముఖుల సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అంతకుముందు, ఈరోజు ఉదయం ప్రధానమంత్రి మోదీ ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో కలిసి యోగ్యకర్తలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన 'ప్రాంబనన్' ఆలయాన్ని సందర్శించారు. ఇరు నేతలు 9వ శతాబ్దానికి చెందిన ఈ ఆలయ సముదాయాన్ని సందర్శించగా, ప్రధానమంత్రి మోదీ అక్కడి ప్రధాన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో అధ్యక్షుడు ప్రబోవో మాట్లాడుతూ... ప్రాంబనన్ ఆలయం భారతదేశం, ఇండోనేషియా మధ్య శతాబ్దాల నాటి నాగరికత బంధానికి చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. ఈ ఆలయ సముదాయ పరిరక్షణ పునరుద్ధరణకు భారతదేశం అందిస్తున్న మద్దతుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ... ఈ ఆలయ సందర్శన తనకు ఎంతో ఆధ్యాత్మిక చిరస్మరణీయ అనుభూతిని ఇచ్చిందని అభివర్ణించారు.

**బైట్ ... ప్రధానమంత్రి మోదీ**

నిన్న జకర్తాలో ఇరు దేశాల నేతలు రక్షణ, భద్రత, సముద్ర తీర, ఇతర రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడానికి ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు. ప్రధాని మోదీ జకర్తాలోని ఇండోనేషియా పార్లమెంట్ సంయుక్త సమావేశాన్ని అక్కడ ఉన్న భారతీయ సమాజాన్ని ఉద్దేశించి కూడా ప్రసంగించారు. ఇదిలా ఉండగా, మెల్‌బోర్న్‌కు చెందిన ప్రముఖ ఫార్మసిస్ట్, ఆరోగ్య సంరక్షణ రంగ నాయకుడు 'మెంబర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా' గ్రహీత దీపక్ సంఘ్వీ... ఈ ద్వైపాక్షిక సంబంధాలు ఒక సరికొత్త అధ్యాయంలోకి ఎలా ప్రవేశిస్తున్నాయనే దానిపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. భారత్-ఆస్ట్రేలియా భాగస్వామ్యం నిర్మాణాత్మక చట్రం అక్కడి అద్భుతమైన భారతీయ ప్రవాస సమాజం సాధించిన పరిణామంపైనే బలంగా ఆధారపడి ఉందని ప్రస్తుత ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో

భారతీయులు కేంద్రీకృతమై ఉన్న నగరాలలో మెల్‌బోర్న్ ఒకటిగా నిలిచిందని సంఘ్వీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ అందిస్తున్న ప్రోత్సాహం ఈ కమ్యూనిటీ పబ్లిక్ గుర్తింపును సామాజిక ఉనికిని ప్రాథమికంగా ఎలా పెంపొందించిందో ఆయన వివరించారు. మోదీ ఒక భారతీయుడిగా ఉండటంలో ఉన్న గర్వాన్ని, గౌరవాన్ని బహిరంగ సమాజంలోకి తీసుకువచ్చారనీ, ప్రపంచ స్థాయి నైపుణ్యం కలిగిన ఆరోగ్య సంరక్షణ కార్మికులను ఇంజనీరింగ్ నిపుణులను నిరంతరం తయారు చేస్తున్నాయి. వీరు ఆస్ట్రేలియాలో ఉన్న కీలకమైన సిబ్బంది కొరతను తీర్చడానికి ప్రత్యేకంగా ఉపయోగపడతారనీ ఆయన చెప్పారు.

NSD

**JAISHANKAR-KUWAIT**

కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు కువైట్ క్రౌన్ ప్రిన్స్ షేక్ సబా అల్-ఖలేద్ అల్-సబాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పంపిన శుభాకాంక్షలను క్రౌన్ ప్రిన్స్‌కు అందించినట్లు మంత్రి ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పంచుకున్నారు. భారత్, కువైట్ దేశాల ద్వైపాక్షిక సహకారాన్ని ముందుకు తీసుకెళ్లడంలో క్రౌన్ ప్రిన్స్ చూపిస్తున్న నిబద్ధతను డాక్టర్ జైశంకర్ అభినందించారు. గల్ఫ్ ప్రాంతంలో జరుగుతున్న పరిణామాలపై ఆయన తన దృక్పథాన్ని పంచుకున్నందుకు గాను విదేశాంగ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

NSD

**SHIVRAJ - REVIEW MEETING ELNINO:**

ఎల్ నినో ప్రభావంపై న్యూఢిల్లీలో జరిగిన ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశానికి వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇటీవలి కాలంలో దేశంలోని పలు ప్రాంతాల్లో మంచి వర్షాలు కురవడంతో వర్షపాతం లోటు ఉన్న జిల్లాల సంఖ్య 262 నుంచి 178కి తగ్గిందని తెలిపారు. జూన్‌లో 33 శాతం వర్షపాతం లోటు నమోదు కాగా, జులైలో రుతుపవనాల పరిస్థితి మెరుగుపడిందని, దీంతో మొత్తం లోటు 24 శాతానికి తగ్గిందని ఆయన చెప్పారు.

బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రి

మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, బీహార్, జార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో పరిస్థితులను కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. జులై నెలలో వర్షాలు మరింత ఊపందుకుంటాయని, తద్వారా ఖరీఫ్ విత్తే పనులు వేగవంతం అవుతాయని చౌహాన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

NSD

**MANDAVIYA-EPFO:**

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 8.25 శాతం వడ్డీని ఈ నెల 15వ తేదీ నాటికి దాదాపు 34 కోట్ల ఈపీఎఫ్ ఖాతాలలో జమ చేయనుంది. తమ కొత్త 'సెంట్రలైజ్డ్ ఐటీ ఎనేబుల్డ్ సర్వీసెస్' వ్యవస్థ ద్వారా చందాదారుల ఖాతాల్లో 1.44 లక్షల కోట్ల రూపాయలకు పైగా జమ చేయనున్నట్లు కేంద్ర కార్మిక,  ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా తెలియజేశారు. ఈపీఎఫ్ఓ తన సభ్యుల రికార్డుల మొత్తం డేటాబేస్‌ను పాత వికేంద్రీకృత వ్యవస్థ నుండి కొత్త కేంద్రీకృత డేటాబేస్‌కు మార్చే ప్రక్రియను పూర్తి చేసిందని కూడా మంత్రి చెప్పారు. ఈ కొత్త విధానం ద్వారా, ఈపీఎఫ్ సభ్యులు ఒకే ఒక ఏకీకృత మెంబర్ పోర్టల్‌ను ఉపయోగించుకోవచ్చు.

NSD

**NCW - GANGANAGAR CASE:**

రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్‌లో 13 ఏళ్ల మైనర్ బాలికపై జరిగినట్లు సమాచారం అందిన గ్యాంగ్ రేప్ (సామూహిక అత్యాచారం) మానవ అక్రమ రవాణా ఘటనను జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటనపై సమగ్రమైన 'చర్యల నివేదికను' (యాక్షన్ టేకెన్ రిపోర్ట్) 15 రోజుల్లోగా సమర్పించాలని శ్రీ గంగానగర్ జిల్లా మేజిస్ట్రేట్ పోలీస్ సూపరింటెండెంట్ లను కమిషన్ ఆదేశించింది. సమగ్రమైన, వేగవంతమైన విచారణను నిర్ధారించడానికి పోలీసు, వైద్య అధికారులు, ఫోరెన్సిక్ ఏజెన్సీలతో సహా సంబంధిత అన్ని సంస్థల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఉండవలసిన అవసరాన్ని కమిషన్ ప్రత్యేకంగా చెప్పింది. ఇప్పటి వరకు 18 మంది నిందితులను అరెస్టు చేశారు. మిగిలిన నిందితులను కూడా త్వరగా అరెస్ట్ చేయాలని

నిర్దేశిత కాలపరిమితిలోగా విచారణను పూర్తి చేయాలని కమిషన్ ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసింది.

NSD

**KHELO INDIA YOUTH GAMES**:

8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ 2026కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. కేంద్ర యువజన వ్యవహారాలు  క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ఈ రోజు ఈ ప్రకటన చేశారు. దేశంలోని యువత తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించడానికి ఈ గేమ్స్ మరొక అద్భుతమైన వేదికను అందిస్తాయని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా అట్టడుగు స్థాయి నుండి క్రీడా ప్రతిభను పెంపొందించాలనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ దృక్పథం ఆధారంగానే ఈ చొరవ ముందుకు సాగుతోందని మంత్రి తెలియజేశారు.

NSD

**FIFA-QUARTER-FINAL**:

ఫిఫా ( FIFA) ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్ లైనప్ ఖరారైంది. రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లలో విజయం సాధించిన తర్వాత ఫ్రాన్స్, మొరాకో, నార్వే, ఇంగ్లాండ్, స్పెయిన్, బెల్జియం, అర్జెంటీనా, స్విట్జర్లాండ్ జట్లు చివరి ఎనిమిది స్థానాల్లో తమ చోటును ఖాయం చేసుకున్నాయి. నాకౌట్ దశ ఇప్పుడు కీలకమైన దశకు చేరుకుంది. ఇందులో ప్రతి జట్టు సెమీఫైనల్స్‌లో స్థానం సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుంది. శుక్రవారం జరిగే మొదటి క్వార్టర్ ఫైనల్‌లో ఫ్రాన్స్ జట్టు మొరాకోతో తలపడనుంది. ఈ మ్యాచ్ భారత కాలమాన ప్రకారం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. అలాగే శనివారం అర్ధరాత్రి దాటాక 12:30 గంటలకు జరిగే మ్యాచ్‌లో స్పెయిన్ జట్టు బెల్జియంతో తలపడనుంది. ఇక ఆదివారం నాడు, నార్వే జట్టు తమ మొట్టమొదటి ఫిఫా ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌తో ఆడనుంది. చివరి క్వార్టర్ ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా జట్టు స్విట్జర్లాండ్‌ను ఎదుర్కొంటుంది.

NSD

**PM MODI INDIA AUSTRALIA TIES:**

Prime Minister Narendra Modi’s state visit to Australia begins today, driving deep economic and strategic realignments with a firm focus on the vibrant

diaspora bridging both nations. Prime Minister Narendra Modi is en route to Australia after concluding his three-day successful visit to Indonesia. During his three day visit to Australia, Mr Modi will participate in the third India-Australia Annual Summit with his counterpart Anthony Albanese in Melbourne. Discussion between the two leaders will cover cooperation in areas including critical minerals, the cybersecurity domain, supply chain resilience, emerging technologies, and others. Prime Minister Modi will also participate in the India-Australia CEOs Forum, where he will address a gathering of top business leaders from both countries. Earlier in the day, Prime Minister Modi visited the UNESCO World Heritage site of Prambanan Temple in Yogyakarta along with Indonesian President Prabowo Subianto. The two leaders toured the 9th-century temple complex, with Prime Minister Modi offering prayers at the main Shiva temple. In a joint press statement at the temple premises, President Prabowo said Prambanan stands as a symbol of the centuries-old civilisational bond between India and Indonesia. He thanked India for its support towards the conservation and restoration of the temple complex. Speaking on the occasion, Prime Minister Modi described the visit as a deeply spiritual and memorable experience.

**[ S/B-PM MODI INDIA - ]**

Yesterday, the two leaders held delegation-level talks in Jakarta to strengthen cooperation in defence, security, maritime and other sectors. Prime Minister Modi also addressed the joint session of the Indonesian Parliament and the Indian community in Jakarta.

In an exclusive conversation with Akashvani News, prominent Melbourne-based pharmacist, healthcare leader, and Member of the Order of Australia, Dipak Sanghvi, shared his insights on how this bilateral relationship is entering a transformative new chapter. The structured framework of the India-Australia partnership is heavily anchored by the remarkable evolution of its diaspora. Having served in major public healthcare governance roles-including as Board Chair of Monash Health and as a director of Ambulance Victoria-Dipak Sanghvi has watched the community grow into an influential pillar of contemporary Australian life. Mr. Sanghvi noted that Melbourne now holds one of the highest concentrations of Indians in the region. Reflecting on how Prime Minister Modi's engagement has fundamentally elevated the community's public identity and structural visibility, he shared: It's so good to see the Prime

Minister of India coming and acknowledging the diaspora... to say that he does think about us, and he does care about us. What Modi ji has done for us is that it has brought pride and the dignity of being Indian out in the public, and being respected as such." This profound sense of civic dignity serves as a strong foundation for a highly complementary trade matrix. India’s modernized educational frameworks continue to produce a world-class talent pool of healthcare workers and engineering professionals uniquely equipped to address critical Australian structural shortages. Conversely, Australia holds immense resource wealth, boasting rich deposits of critical minerals and rare earth elements essential to fueling India’s ambitious, fast-expanding domestic manufacturing sector. With advanced education serving as a cornerstone for institutionalized knowledge exchange, the diaspora remains uniquely positioned to channel mutual goodwill. By converting political camaraderie into tangible socio-economic initiatives, this strategic partnership ensures that both hemispheres remain beautifully and durably intertwined.

**<><>**

**BS EP-I 08.07.2026**

**JAISHANKAR-KUWAIT**

External Affairs Minister Dr S Jaishankar today called on Crown Prince Sheikh Sabah Al-Khaled Al-Sabah of Kuwait. In a social media post, the Minister shared that he conveyed greetingsof Prime Minister Narendra Modi to the Crown Prince. Dr Jaishankar also appreciated Crown Prince’s commitment to take forward the bilateral cooperation of Indiaand Kuwait. The Minister also thanked him for his sharing of perspectives ondevelopments in the Gulf.

<><><> **SAKLEN/1725 HRS**

**SHIVRAJ - REVIEW MEETING ELNINO:**

Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan today said that several parts of the country have received good rainfall in recent days, reducing the number of rainfall-deficient districts from 262 to 178. The Minister said this while chairing a high-level review meeting in New Delhi over the possible impact of El Nino. He said that after recording a 33 per cent rainfall deficit in June, the monsoon situation has shown improvement in July, with the overall deficit narrowing to 24 per cent.

(**Byte - Shivraj Singh Chouhan)**

The Minister said that the Centre is closely monitoring the situation in Maharashtra, Madhya Pradesh, Gujarat, Uttar Pradesh, Rajasthan, Karnataka, Bihar, Jharkhand, Telangana, Andhra Pradesh, Punjab, West Bengal, and Odisha. Mr Chouhan expressed confidence that rainfall will gain further momentum during July, leading to an acceleration in Kharif sowing. The Minister said that Kharif sowing has so far been completed over 350 lakh hectares, which is approximately over 91 lakh hectares lower than the corresponding period last year. He added that farmers have been advised to cultivate short-duration and low water-intensive crops such as maize, Bajra, and Moong to minimise the impact of delayed rainfall.

**MANDAVIYA-EPFO:**

The Employees' Provident Fund Organisation (EPFO) will complete the credit of 8.25 percent interest for the financial year 2025-26 into nearly 34 crore EPF accounts by 15$^{th}$ of this month. Union Labour and Employment Minister Dr Mansukh Mandaviya said that over 1.44 lakh crore rupees will be credited to subscribers through its new Centralised IT Enabled Services (CITES) system. The Minister said that the EPFO has completed the process of migrating its entire database of member records from decentralised architecture to the new centralised database. Under the new system, EPF members will have access to a unified member portal where they can view membership details, PF balances, claim status, pensionable service records and benefits through a single interface. The Minister said that the CITES platform also introduces automated pre-validation of claims. Before a withdrawal request reaches an EPFO office, the system will verify eligibility, identify deficiencies and inform members if they are attempting to claim more than the permissible amount. The move is expected to reduce claim rejections and improve first-time claim acceptance rates. The CITES Project is an initiative to modernize EPFO's service delivery through automation and rule-based processing. The project is designed to enhance member convenience, improve EPFO operational efficiency, thereby deliver transparent, and seamless citizen-centric services.

**NCW - GANGANAGAR CASE:**

The National Commission for Women has taken serious cognizance of the reported gang-rape and trafficking of a 13-year-old minor girl in Sri Ganganagar, Rajasthan. The Commission has directed the District

Magistrate and Superintendent of Police of Sri Ganganagar to submit a comprehensive Action Taken Report within 15 days. The Commission emphasised the need for effective coordination among all concerned agencies, including the police, medical authorities and forensic agencies, to ensure a comprehensive and expeditious investigation. The Commission took note of the investigation conducted by the Special Investigation Team in which 18 accused have been arrested so far. The Commission emphasised the need for the prompt arrest of the remaining accused and completion of the investigation in a time bound manner. The District Magistrate of Sri Ganganagar has been directed to identify and take strict enforcement action against all unregistered and unauthorised hotels and establishments operating in the district within 15 days. Taking serious note of the circulation of videos and content related to the minor survivor on digital platforms, the Commission has directed the police authorities to ensure immediate removal of such content from all social media and online platforms.

**KHELO INDIA YOUTH GAMES**:

The 8th Khelo India Youth Games 2026 will be hosted by Telangana. Union Youth Affairs and Sports Minister Dr Mansukh Mandaviya made the announcement today. He said the Games will provide another platform for country's youth to showcase their sporting talent. The Minister added that the initiative is driven by Prime Minister Narendra Modi's vision to nurture grassroots sporting talent across the country.

**FIFA-QUARTER-FINAL**:

The quarter-final lineup for the FIFA World Cup has been finalised. France, Morocco, Norway, England, Spain, Belgium, Argentina and Switzerland have booked their places in the last eight after winning their round of 16 matches. The knockout stage now enters a crucial phase, with each team aiming to secure a place in the semifinals. France will face Morocco in the first quarter-final on Friday. The match will start at 1:30 AM. While Spain will take on Belgium on Saturday at 12:30 AM. On Sunday, Norway will play against England in their maiden FIFA World Cup quarter-final, and defending champions Argentina will meet Switzerland in the final quarter-final.